ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 01.09.2024 సమయం : 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భౌగోళికంగా ఎక్కువ అవకాశాలు గల దేశంగా భారత్ నిలిచిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ నాయకుల ఫోరమ్ లో అన్నారు.
2. ప్రతిపాదిత వక్ఫ్ సవరణ బిల్లు-2024కు ముస్లిం మేధావులు, మత పెద్దలు మద్దుతు తెలిపారు.
3. సైనిక పాఠశాలల్లోకి... బాలికలను అనుమతించడం ద్వారా సానుకూల మార్పులు వస్తాయని ఉపరాష్ట్రపతి జన్ దీప్ దన్ ఖడ్ అభివర్ణించారు.
4. తెలంగాణలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**PM - ET WORLD LEADERS FORUM :** భౌగోళికంగా ఎక్కువ అవకాశాలు గల దేశం భారత్ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎకనమిక్ టైమ్స్ ప్రపంచ నాయకుల ఫోరమ్ లో అన్నారు. వ్యాపార రంగంలో సౌకర్యాల కల్పన, సంస్కరణలు, సుస్థిర విధానాలు, అధిక ఆర్థికాభివృద్ధి వంటి అంశాలు భారత్ లో అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. ఆవిష్కరణలు, సామర్థ్యం, సానుకూల మార్పు, నాణ్యమైన ఉత్పత్తులను తీసుకురావడానికి పెట్టుబడిదారులు కృషి చేయాలని ప్రధానమంత్రి కోరారు. నిర్ధారిత లక్ష్యాలు పూర్తి ఆత్మవిశ్వాసంతో తన మూడో దశ పరిపాలనను ప్రారంభించానని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో చాలా దేశాల్లో ప్రజలు మార్పు కోసం ఓటు వేయగా.. భారత్ లో మాత్రం రాజకీయ సుస్థిరత, ఆర్థికాభివృద్ధి పరిపాలన కొనసాగింపుకు ప్రజలు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. **NSD**

**ASHWINI VAISHAW :** దేశంలో సుస్థిర ఎలక్ట్రానిక్స్ కంపోనెంట్ ఈకో సిస్టమ్ ఏర్పాటుకు కొత్త పథకాన్ని తీసుకువస్తున్నట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. న్యూఢిల్లీలో జరుగుతున్న ఎకనమిక్ టైమ్స్ ప్రపంచ నాయకుల ఫోరమ్ ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. భారత్ లో వినియోగిస్తున్న మొబైల్ ఫోన్లలో 99 శాతం దేశీయంగా తయారైనవేనని తెలిపారు. ఈ ఏడాది యాపిల్ సంస్థ లెటెస్ట్ మోడల్ మొబైల్ ఫోన్లను భారత్ లో తయారు చేస్తుందని అన్నారు. **NSD**

**MUSLIMS SCHOLORS :** ముస్లిం మేధావులు, మత పెద్దలు కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు, సంయుక్త పార్లమెంటర్లీ చైర్ పర్సన్ జగదాంబిక పాల్ ను కలిసి ప్రతిపాదిత వక్ఫ్ సవరణ బిల్లు-2024కు తమ మద్దుతును తెలిపారు. ఆల్ ఇండియా సూఫీ సజ్జధాన్షిన్ కౌన్సిల్ చైర్మన్, ఆజ్మీర్ దర్గా ఆధ్యాత్మిక నాయకుడు సయ్యద్ నసీరుద్దీన్ చిష్టి నేతృత్వంలోని ప్రతినిధుల బృందం, ఇటీవల లోక్ సభలో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లులోని అంశాలపై కేంద్రమంత్రి రిజుజు, జేపీసీ చైర్ పర్సన్ జగదాంబిక పాల్ తో ప్రధానంగా చర్చలు జరిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ముస్లింలు వక్ఫ్ బోర్డుతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. తమకు ప్రతిపాదిత సవరణ బిల్లుపై ఏర్పాటైన జేపీసీపై పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. అదేసమయంలో ప్రస్తుత వక్ఫ్ బోర్డు వల్ల దేశ వ్యాప్తంగా ఉన్న మసీద్ లు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవాలని కోరారు. **NSD**

**BIOE3-LAUNCH:** నిన్న న్యూఢిల్లీలో ఆర్థిక, పర్యావరణ, ఉపాధికి బయోటెక్నాలజీ (BIOE3) విధానం 2024ను కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు విడుదల చేశారు. ఈ నూతన బయోటెక్నాలజీ విధానం దేశంలో అధిక-పనితీరు గల బయో-తయారీని ప్రోత్సహిస్తుం ది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ... ఆహారం, శక్తి, ఆరోగ్యం వంటి వివిధ రంగాలపై ఇది గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. కాగా ఆగస్టు 24న బయోఈ3 విధానానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన సంగతి తెలిసిందే. **NSD**

**DIGITAL BHARAT NIDHI :** టెలికాం చట్టం 2023 - డిజిటల్ భారత్ నిధి కింద మొదటి విడత నిబంధనలు అమలులోకి వచ్చాయి. ఈ మేరకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. గతంలో ఉన్న యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్ ( USOF) స్థానంలో ఈ డిజిటల్ భారత్ నిధి ని తీసుకువచ్చారు. పథకాలు, ప్రాజెక్టుల అమలు కోసం డిజిటల్ భారత్ నిధి నుం చి నిధులు కేటాయిస్తారు. సమాజంలో వెనుకబడిన వర్గాలైన మహిళలు, దివ్యాంగులు, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన బలహీన వర్గాలకు డిజిటల్ భారత్ నిధి ద్వారా టెలికమ్యూనికేషన్ సేవలు లభిస్తాయి. **NSD**

**VP-DEHRADUN VISIT :** సైనిక పాఠశాలల్లోకి బాలికలు అనుమతించడం ద్వారా సానుకూల మార్పులు సంభవిస్తాయని ఉపరాష్ట్రపతి జన్ దీప్ దన్ ఖడ్ అభివర్ణించారు. ఉత్తరాఖండ్ డెహ్రాడూన్ లోని రాష్ట్రీయ ఇండియన్ మిలీటరీ కాలేజీలో RIMC క్యాడెట్లను ఉద్దేశించి ఉపరాష్ట్రపతి ప్రసంగిస్తూ... సైనిక పాఠశాలల్లోకి బాలికలను లింగ సమానత, న్యాయం లభిస్తుందని అన్నారు. భవిష్యత్ లో ఎదురయ్యే

సవాళ్లను ఎదుర్కోవడానికి బాలికలకు ఈ పాఠశాలల ద్వారా అవకాశం లభిస్తుందని అన్నారు. అంతకుముందు ఉపరాష్ట్రపతి- పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను తెలుపుతూ.. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. తన పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి రిషికేశ్ లోని ఎయిమ్స్ విద్యార్థులతో, బోధన సిబ్బందితో ఈరోజు సంభాషిస్తారు. **NSD**

**PREZ PM RUBINA MEDAL :** పారిస్ పారాలింపిక్స్ 2024లో మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ SH1 విభాగంలో కాంస్య పతకం సాధించిన రుబీనా ఫ్రాన్సిస్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందించారు. రుబీనా సాధించిన పతకం ఈ ఎడిషన్ లో నాల్గొవది. రుబీనా విజయం ప్రతి ఒక్కరికీ , ముఖ్యంగా దివ్యాంగులకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. రుబీనా ఫ్రాన్సిస్ కు ప్రధాని నరేంద్ర మోదీ కూడా అభినందనలు తెలుపుతూ.. దేశానికి ఇదొక మరొక గర్వకారణమైన విషయమని, రుబీనా పట్టుదల, కృషి, సామర్థ్యంతో భారత్ కు ఈ విజయం సొంతమైందన్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సూఖ్ మాండవీయ రుబీనాకు అభినందనలు తెలిపారు. **NSD**

**UAE :** తమ దేశంలో అనధికారికంగా నివసిస్తున్న వారికి ఎలాంటి జరిమానా, శిక్షలు లేకుండా తమ నివాస యోగ్యతను క్రమబద్ధీకరించుకోవడానికి యూనైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రెండు నెలల వీసా క్షమాభిక్ష కార్యక్రమాన్ని చేపట్టింది. ఇది ఈరోజు నుంచి అమల్లోకి వస్తుంది. కాగా దేశంలో అక్రమంగా ప్రవేశించిన వారికి ఈ క్షమాభిక్ష వీసా కల్పన వర్తించదు. **NSD**

**TELANGANA RAINS :** తెలంగాణలో కురుస్తున్న అతి భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు వరదతో నిండిపోయాయి. గ్రామాల మధ్యన రవాణా రాకపోకలు స్తంభించిపోయాయి. గత 24 గంటల్లో ఈ ఉదయం 7 వరకు అందించిన సమాచారం ప్రకారం... మహబూబాబాద్ జిల్లాలోని ఇనుగుర్తిలో అత్యధికంగా 438 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, సూర్యాపేట జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో గత 24 గంటల్లో 400 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ములుగు, జనగాం జిల్లాల్లో కూడా భారీ వర్షపాతం నమోదై.. చాలా ప్రాంతాల్లో 200 మిల్లీమీటర్ల వర్షపాతానికి పైగా నమోదైంది. సహాయ రక్షణ చర్యల కోసం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంతో పాటు స్థానికంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశారు. ముంపు ప్రాంతాల్లోని ప్రజలకు రక్షణ కల్పించేందుకు సహాయక శిబిరాను ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి

రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇదే సమయంలో రాష్ట్రంలో మరో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. **NSD**

**IMD WEATHER :** రానున్న 24 గంటల్లో విదర్భ తెలంగాణ, రాయలసీమ, మారుమూల కోస్తా, కర్ణాటక, పశ్చిమ మధ్యప్రదేశ్, మరాట్వాడల్లో అక్కడకక్కడా అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. కేరళ, మహే, కొంకణ్, గోవా, మధ్యమహారాష్ట్ర, గుజరాత్, ఈశాన్య రాష్ట్రాల్లో బుధవారం వరకు భారీ వర్షం నమోదు అవుతుందని, అలాగే తూర్పు రాజస్థాన్, హిమచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, పంజాబ్, చండీఘర్ లలో రేపటి వరకు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆస్నా తుఫాను పశ్చిమ-నైరుతి దిశగా కదిలి, రేపటి కల్లా వాయువ్య అరేబియా సముద్రం మీదుగా అల్పపీడనంగా మారుతుందని వాతావరణ శాఖ తెలిపింది. **NSD**

**GUJARAT POSHAN MAH :** గుజరాత్ గాంధీనగర్ లో ఏడవ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని నిన్న కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి ప్రారంభించారు. ఈసారి అనేమియా పై అవగాహన కల్పించడం, పోషణతో పాటు విద్య, దేశంలో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు సాంకేతిక సహాయాన్ని తీసుకోవడం వంటి విషయాలపై దృష్టి సారిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి అన్నపూర్ణ దేవి మాట్లాడుతూ.. ఆరోగ్యమైన బాలికలు, మహిళలతోనే అభివృద్ధి చెందిన భారత్ సాధ్యమవుతుందన్నారు. ఈ నేపథ్యంలో పలు పథకాలకు 3 లక్షల కోట్ల రూపాయలను శాఖ కేటాయించినట్లు చెప్పారు. అంగన్ వాడీల నిర్వహణలో సాంకేతికత వినియోగిస్తుండటం పట్ల గుజరాత్ మోడల్ ను మంత్రి అభినందించారు. **NSD**

**INDIANS RESCUED IN LAOS :** లావోస్ దేశంలో సైబర్ వెట్టి చాకిరి చేస్తోన్న 47 మంది భారతీయ పౌరులను మన దేశ దౌత్య బృందం విడిపించింది. బోకేపే ప్రావిన్స్ లోని గోల్డెన్ ట్రయాంగిల్ స్పెషల్ జోన్ లో సైబర్ స్కామ్ సెంటర్లలో వీరు చిక్కుకున్నట్టు ఎంబసీ సోషల్ మీడియా పోస్టులో పేర్కొంది. 29 మంది స్థానిక అధికారుల సహాయంతో రక్షించినట్లు, మరో 18 మంది నేరుగా ఎంబసీని సంప్రదించినట్లు తెలిపింది. రక్షించిన వారిని భారత దౌత్య అధికారి ప్రశాంత్ అగర్వాల్ కలుసుకుని, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. వారిని భారత్ కు తిరిగి పంపించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు లావోస్ లో భారత దౌత్య కార్యాలయం వెల్లడించింది. భారతీయులకు తప్పుడు జాబ్ ఆఫర్లతో లావోస్ కు రప్పించి, వారి పాస్ పోర్టులను లాక్కుని బందీలుగా చేసుకుని వారతోసైబర్ నేరాలు చేయిస్తున్నారు. **NSD**

**PM - ET WORLD LEADERS FORUM :** Prime Minister Narendra Modi has projected India as the land of biggest opportunities globally and promised the business sector facilitation, reforms, a stable policy regime and high growth. Addressing the ET World Leaders Forum, Mr Modi asked investors to commit to innovation, performance, positive disruption and high-quality products. He said, his dispensation has begun its third term with more determined intentions and is full of hope and confidence. Prime Minister said, while people in most countries that went to polls this year voted for a change, Indians preferred continuity, political stability and economic growth.

**ASHWINI VAISHAW :**Electronic and IT Minister Ashwini Vaishnaw has said that the government will launch a new scheme to help set up a sustainable electronics component ecosystem in the country. Addressing the ET World Leader Forum in New Delhi, Mr. Vaishnaw said that more than 99 percent of all mobile phones used in India are being manufactured domestically. He said that this year, Apple will manufacture its latest model in India.

**BIOE3-LAUNCH:** Union Minister for Science and Technology Dr. Jitendra Singh yesterday released the Biotechnology for Economy, Environment, and Employment (BioE3) Policy 2024 in New Delhi. While addressing the media, Dr. Singh said that this policy will foster high-performance bio-manufacturing in the country. He also added that it will have a significant impact on various sectors such as food, energy, and health.

**MUSLIMS SCHOLORS :** A delegation comprising Muslim scholars and religious leaders met Union Minority Affairs Minister Kiren Rijiju and Joint Committee of Parliament (JPC) Chairperson Jagdambika Pal and extended their support to the proposals made in the Waqf (Amendment) Bill, 2024. The delegation was led by Syed Naseeruddin Chishti, the Chairman of the All India Sufi Sajjadanshin Council and successor to the spiritual head of Ajmer Dargah. The discussions centered around issues related to Muslims and the Waqf (Amendment) Bill presented recently in the Lok Sabha. During the deliberations with both Kiren Rijiju and Jagdambika Pal, the delegation submitted that the Waqf Board has been creating problems for Muslims across the country. Reposing its complete faith in the JPC, the delegation exuded confidence that the committee will give an ear to the problems mosques across the country have been facing due to the Waqf Board and welcome the necessary suggestions.

**IMD WEATHER :** India Meteorological Department (IMD) has issued a warning for isolated extremely heavy rainfall over Vidarbha, Telangana, Rayalaseema, Interior and Coastal Karnataka today. The weather agency predicted the same for West Madhya Pradesh and Marathwada.IMD forecast heavy rainfall for Kerala, Mahe, Konkan, Goa, Madhya Maharashtra, Gujarat and Northeast States till wednesday. Heavy rainfall is very likely over East Rajasthan, Himachal Pradesh, Uttarakhand, Haryana, Punjab and Chandigarh till tomorrow. IMD said, the cyclonic storm ASNA will move west-southwestwards and weaken gradually into a depression over northwest Arabian sea by tomorrow.

**UAE :** United Arab Emirates has launched a sweeping two-month visa amnesty program, offering a crucial opportunity for individuals residing illegally in the country to regularize their status or depart without penalties. The program comes into effect today. The amnesty does not apply to those who entered the country illegally.

**PREZ PM RUBINA MEDAL :** President **Droupadi** Murmu has congratulated Rubina Francis on winning bronze in the P2 Women's 10m Air Pistol SH1 event at the Paris Paralympics 2024. In a social media post, she said that Rubina's win adds to India's excellent performance in shooting as this is the fourth medal for the country in the sport at these Games. President said that Rubina's success

will inspire everyone, especially divyangjan.Prime Minister Narendra Modi also congratulated Rubina Francis for her achievement. In a social media post, he said that this is another proud moment for the country, as her exceptional focus, determination, and perseverance have led to outstanding results. Union Minister of Youth Affairs and Sports Dr Mansukh Mandaviya also congratulated Rubina. In a social media post, he said that Rubina turned the shooting range into a stage of glory. He further said that her journey from practice to podium is an inspiration for all.

**DIGITAL BHARAT NIDHI- NOTIFICATION:** The first set of rules under the Telecom Act 2023, known as 'Digital Bharat Nidhi,' has come into effect. The government has issued a notification in this regard. The Digital Bharat Nidhi will replace the erstwhile Universal Service Obligation Fund (USOF). According to the notification, funding from the Digital Bharat Nidhi will be provided to implementers for executing schemes and projects. It will be used to achieve the objectives of the Digital Bharat Nidhi. The notification further mentions that the Digital Bharat Nidhi will fund schemes and projects aimed at providing targeted access to telecommunication services for underserved groups in society.

**GUJARAT POSHAN MAH :**Union Women and Child Development Minister Annapurna Devi launched the seventh edition of nationwide "Rashtriya Poshan Mah "at Mahatma Mandir in Gandhinaga. This edition of Poshan Mah will focus on anaemia awareness, poshan bhi padhaai bhi, technology based initiatives and suplimentary diet to eradicate Malnutrition from the country. Speaking on the occasion, Union Minister Annapurna Devi said the vision of Developed India will be achieved only with the healthy and empowered women and girls in the country. She said, Prime Minister Narendra Modi has emphasized on the women led development and to achieve this vision, the Ministry of Women and Child Development has allocated 3 lakh crore rupees for various schemes pertaining to women and girls in the recent budget. The Minister also lauded the Gujarat model of upgraded Anganwadis and use of technology in the governance. The Minister also kick off the nationwide launch of Ek ped Ma ke Nam campaign across all the Anganwadis in the country. Gujarat Chief Minister Bhupendra Patel, state minister of women and child development Bhanu Ben Babaria were also present on the occasion. Food baskets were distributed to pregnant, lactating mothers and teenagers by dignitaries and assistance was also distributed to the beneficiaries of various schemes on the occasion. A series of programmes will be organised across the country during the month to spread awareness about nutrition in the society

**INDIANS RESCUED IN LAOS :** The Indian Embassy in Laos rescued 47 Indian nationals who were trapped in cyber scam centers located in the Golden Triangle Special Economic Zone (SEZ) in Bokeo province. In a social media post, the Embassy said that 29 individuals were handed over by Laos authorities following a crackdown on illegal activities in the SEZ, while the remaining 18 approached the Embassy directly. Indian Ambassador to Laos, Prashant Agrawal, met with the rescued group upon their arrival in Vientiane to discuss the challenges they faced and outline the next steps. Meanwhile, the Embassy has completed all necessary procedural requirements with the Laos authorities for the repatriation of these individuals. So far, 30 individuals have either returned to India or are on their way back home, while the remaining 17 are awaiting final travel arrangements.